

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 29 జనవరి 2026 పేజీలు 8


## పురపాలికల్లో నామినేషన్లు ప్రారంభం

**- నామినేషన్ల ప్రక్రియ నియమ నిబంధనల ప్రకారం కొనసాగించాలి**

**- రిటర్నింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి**

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** పురపాలిక ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేయడంతో బుధవారం ఉదయం పదిన్నర గంటల నుంచి వనపర్తి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి బుధవారం ఉదయం 10.15 గంటలకే వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయం చేరుకొని నామినేష్ల ప్రక్రియకు ఏర్పాటు చేసిన మాలిక వసతులను, ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం, నమూనా నామినేషన్ పత్రాలు అందుబాటులో ఉంచడం, అభ్యర్థి పేరు తన ఓటరు జాబితాలో ఎపిక్ నెంబర్, పార్టు నెంబర్ చూసుకోడానికి ఓటరు జాబితా అందుబాటులో ఉంచడం వంటి అన్ని మౌలిక వసతులు కల్పించడంపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. తొలి రోజు మంచిరోజు కావడంతో చాలా మంది నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎఈఆర్ఓగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. వచ్చిన నామినేషన్లు ఎప్పటికప్పుడు స్కాన్ చేసి టిపోల్‌లో అప్లోడ్ చేసే విధంగా కంప్యూటర్ ఆపరేయలను పెట్టుకొని



నామినేషన్ల ప్రక్రియ సజావుగా కొనసాగే విధంగా చూడాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ ఉమాదేవి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య నామినేష్ల ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- పార్లమెంట్ ఇన్చార్జీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్**

**మహబూబ్‌నగర్,సూర్య ప్రతినిధి:** పేదల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధిహామీ పథకంలో మార్పులు చేసిందని పార్లమెంట్ ఇన్చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆయన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం 60శాతం, రాష్ట్రం 40 శాతం ఖర్చు చేసేలా ఉపాధిహామీ చట్టాన్ని మార్చినట్లు తెలిపారు. ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసే కుట్రకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఉపాధిహామీ పథకంలో మార్పులు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామాల్లోకి వెళ్లి తీర్మానాలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు ఉన్నచోట గ్రామ పంచాయతీ, లేనిచోట గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేస్తున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చేలా సవరణలు చేసిందని ఆరోపించారు. ఉపాధిహామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని గ్రామాల్లో తీర్మానాలు చేయించి టీపీసీసీ పంపిస్తామని అన్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో తీర్మానాలు చేయడం జరిగిందని, ఇంకా మిగిలిన గ్రామాల్లో పూర్తి కానున్నట్లు తెలిపారు. సమావేశంలో పరిశీలకులు జంగారెడ్డి, రామారావు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, నయీమ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**లింగాల, సూర్య న్యూస్ :** గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సూరాపురం గ్రామ ప్రధాన రహదారి ప్రక్కన బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అంతకుముందు ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. వంటగదికి తనిఖీ చేసి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును



పరిశీలించి తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని

మిగతా 2లో

## పాఠశాలల్లో నిర్మాణ పనులను మార్చిలోపు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లాప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో జరుగుతున్న (సివిల్‌వర్క్స్) నిర్మాణ పనులను మార్చిలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విద్యాశాఖ, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో పాఠశాలల్లో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యాశాఖలో జరుగుతున్న సివిల్ వర్క్స్ నిర్మాణ పనుల గురించి ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 11 కేజీబీలలో సమగ్ర శిక్ష నిధుల ద్వారా 2 కోట్లు మంజూరు అయ్యాయని అందులో మూడు కేజీబీవిలలో పనులు పూర్తయ్యాయని అదేవిధంగా జిల్లాలో 11 భవిత సెంటర్లలో మూడు



పూర్తి అయ్యాయని, 8 భవిత సెంటర్లలో పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పనులను మార్చిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ (వర్షపు నీటి నిలువ ఇంకుడు గుంతలు) పనులను ఇంకా ఎందుకు చేపట్టలేదని ఆమె అసహనం వ్యకం చేశారు. రెండు సార్లు టెండర్లు పిలిచినా ఎవరూ రాలేదని టీ.జి.ఈ.డబ్లు ఐ.డి.సిఈఈ తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లాలో పాఠశాలలో శిథిలావస్థలలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని కూల్చివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మరుగు దొడ్లు లేని పాఠశాలకు గుర్తించి వాటికి డిఆర్డిఎకు లెటర్ రాసి పంపాలని మరుగుదొడ్ల నిర్మాణ

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
29 జనవరి 2026

## సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ



**నవాబుపేట్ సూర్య న్యూస్;** మండలంలోని లింగంపల్లిలో బుధవారం శ్రీ జ్ఞాన సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ బంటు పాండు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మమ్మ, గ్రామస్తులు కమ్మరి బాలకృష్ణ, శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం కప్ మండలస్థాయి సెలక్షన్స్



**వంగూరు సూర్య న్యూస్ :** మండల స్థాయి సీఎం కప్ ఉదయం 10:30 గంటలకు మండల కేంద్రంలోని కాలేజ్ గ్రౌండ్ లో ప్రారంభమవుతాయని బుధవారం ఎంపీడీవో బ్రహ్మాచారి ఎంఈఓ మురళి మనోహర చారి తెలిపారు. గురువారం కబాడీ ఖో ఖో వాలిబల్ గేమ్స్ శుక్రవారం అథ్లెటిక్స్ నిర్వహించ బడతాయన్నారు.ఇప్పటికే ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకొన్న దరఖాస్తు ఫారం ఆధార్ కార్డు వెంట తీసుకొచ్చి ఎంఈఓ దగ్గర ఎన్రోల్ చేయించుకోవలిసిందిగా అభ్యర్థులకు వారు సూచించడ మైనది.

## సొంత గూటికి చేరుకున్న హర్షద్,గఫూర్
## సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి. నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** 3వ వార్డుకు చెందిన మైనారిటీ నాయకుడు హర్షద్ అహ్మద్ మరియు 17వ వార్డుకు చెందిన గఫూర్ గారు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరారు.వారి ఇరువురికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా హర్షద్ అహ్మద్,గఫూర్ మాట్లాడుతూ సమాచార లోపంవల్ల గతశీలో కాంగ్రెస్ పార్టీలో చేరామని,సొంత గూటికి చేరుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమశీలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ,సీనియర్ నాయకులు గంధంబాలపీర్,రాష్ట్ర బిఆర్ఎస్ యువ నాయకులు జహంగీర్, గులాం ఖాదర్ ఖాన్, మక్బూల్, ఇమ్రాన్, నీలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డుబిజెపి అభ్యర్థిగా గజరాజుల కవిత తిరుమలేష్ నామినేషన్ దాఖలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి పట్టణం 24వ వార్డులో పంచముఖి అంజనాద్రి స్వామి ఆశీస్సులతో ర్యాలీగా బయలుదేరి వార్డు బిజెపి అభ్యర్థిగా గజరాజుల కవిత తిరుమలేష్ నామినేషన్ దాఖలు చేశారు. వనపర్తి మున్సిపాలిటీ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ జమీల్, అసిస్టెంట్ రిటర్న్ సాయి కృష్ణకి నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ నామినేషన్ కార్యక్రమానికి 24వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలిపారు.

## పాఠశాలల్లో నిర్మాణ పనులను మార్చిలోపు పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పనులను ఏంజి ఎన్ఆర్ ఈజిఎస్ పథకం ద్వారా చేయించాలని, జిల్లాలో ఎక్కడ కూడా మరుగు దొడ్లు లేని పాఠశాలలు ఉండరాదని చెప్పారు. పాఠశాలలను సందర్శించి స్థల పరిశీలన చేయాలని ఈఈపిఆర్‌కు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ద్వారా పాఠశాలలో చేస్తున్న అభివృద్ధి పనులు పూర్తయ్యాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు. పనులు ప్రారంభం కాని పాఠశాల వివరాలను విద్యాశాఖకు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, టి.జి.ఈ.డబ్లు ఐ.డి.సి ఈఈ రామచందర్, డిఈఈలు జబ్బార్, విలోక్, కృష్ణ రెడ్డి, ఏఈలు రఘునందన్, జమీల్‌లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

వాటిని సద్వినియోగపరుచుకునే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అనంతర ప్రధాన రహదారి పక్కన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ పేదరిక నిర్మూలన ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన లో గ్రామాల సమగ్ర అభివృద్ధి కి పెద్ద పీట వేస్తూ తెలంగాణ పురోభివృద్ధికి పాటుపడుతున్నదని అన్నారు. నల్లమల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరుచుటకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. నూతన సర్పంచులకు అన్ని విధాలుగా సహకారాన్ని అందిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని భరోసా కల్పించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తూ చేయూత అందిస్తున్నదని గుర్తు చేశారు. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి బస్ షెల్టర్ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు.



ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న బస్సు షెల్టర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, సర్పంచ్ శేఖర్, మగ్గంపూర్ సర్పంచ్ పేరుమాండ్ల పార్వతమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, వెంకటేష్ తిరుపతయ్య, మగ్ధంపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సర్పంచ్ సోనీ నరసింహ



**ఊరుకొండ సూర్య న్యూస్:** పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గ్రామ సర్పంచ్ సోనీ నరసింహ అన్నారు. బుధవారం మండలంలోని జగబోయినపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు ఆహ్వానం కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ రషీద అంగన్వాడీ టీచర్ సంతోషాలు గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంతో గర్భిణీలు బాలింతలు చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందుతుందని చెప్పారు. ప్రస్తుత సమాజంలోని మనుషులు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారు, పట్టణాల్లో, పల్లెలో అని తేడా లేకుండా అవగాహన లోపంతో మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బు లాంటి అనారోగ్యాలకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. మనం తీసుకుని ఆహారంలో ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ తో కూడిన పరిపూర్ణ ఆహారంతో రోగాలు దూరం అవుతాయని కూరగాయలు, పండ్లు, పప్పుదినుసులు, గింజలు,విత్తనాలు, పల్లీలు,శనగలు, ఉలువలు, జీడిపప్పు, బాదం పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యమని వారు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్ వార్డు సభ్యురాలు భవాని, ఉపాధ్యాయుడు రవి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో 60 మంది చేరికలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికల పర్వం మొదలైంది.జిల్లా కేంద్రంలోని 30 వ వార్డు పరిధిలో ఉన్న సాయి నగర్ కాలనీ, ఐజనగర్ కాలనీ, జంగిడిపురం, నంది హిల్స్ నుంచి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో 60 మంది మహిళలు ,పురుషులు, యువకులు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి సమక్షంలో పార్టీ చేరారు.పార్టీలో చేరిన వారందరినీ ఎమ్మెల్యే మేఘా రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు వాస్తవాలు గ్రహించి, ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని స్పష్టం చేశారు.రేవంత్ సర్కార్ చేస్తున్న సంక్షేమం సబండ వర్గాలకు మేలు జరిగేలా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, గోపి గౌడ్, స్వప్న, సంధ్య, రోజా, అవినాష్, రఘు, వెంకటేశ్వర రెడ్డి,భాషా, కృష్ణారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## ముచ్చింతల చర్చికి రూ 30,000 వేల చెక్కును అందజేసిన గ్రామ సర్పంచ్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి



**చిన్నచింతకుంట, సూర్య న్యూస్,** కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం క్రైస్తవులకు క్రిస్మస్ నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని దేవరకద్ర నియోజక వర్గంలోని చర్చిలకు మంజూరు చేసిన చెక్కులను ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేసిన చెక్కును బుధవారం ఎంబి ఏరుషలేం చర్చికి మంజూరైన 30 వేల చెక్కును గ్రామ సర్పంచ్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి శ్రీ కురుమూర్తి దేవస్థానం చైర్మన్ జి, గోవర్ధన్ రెడ్డి చర్చి సంఘ చైర్మన్ కే క్రిస్టఫర్ ట్రెజరర్ కే కృష్ణకు అందజేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ సర్వ మతాల అభివృద్ధికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన తెలిపారు క్రైస్తవ సోదరులకు సంక్షేమం కోసం నిరంతరము ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి గ్రామ సర్పంచ్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి కి కురుమూర్తి దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు

## అప్రమత్తత లోపం ప్రాణాంతకం : చెట్టు కూలి వ్యక్తి మృతి



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండలంలోని ఉందేకోడ్ గ్రామానికి చెందిన బొంపల్లి చాకలి రాజు వయస్సు (34) అనే వ్యక్తి చెట్టు నరుకుతుండగా అకస్మాత్తుగా మీద పడి మృతి చెందిన సంఘటన పాతర్చేడ్ గ్రామ శివారులో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజూ దినసరి కూలీకి మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామానికి చెందిన శివ తో దినసరి కూలీగా కొంతకాలంగా పని చేస్తున్నాడు.అలాగే బుధవారం కూడ చెట్లు నరికెందుకు కూలీకి వెళ్లి చెట్టు నరుకుతుండగా అకస్మాత్తుగా చెట్టువచ్చి మీద పడడంతో అక్కడే స్పాట్ లోనే మృతి చెందాడని తోటి కూలీలు తెలిపారు.పారెస్టు పర్మిషన్ లేకుండానే గుడిగండ్ల శివ అనే వ్యక్తి చెట్లు నరికి బిజినెస్ చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నట్లు పలువురు అంటున్నారు. మృతుడికి భార్య నర్మదా ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## అక్రమ నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని దేపల్లి గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 89లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఈద్గాను నిర్మించడం జరుగుతుందని.బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సువర్ణకు,ఎంపీడీవో కార్యాలయంలో గ్రామస్తులు దశరథం, పద్మయ్య, రాజు, శేఖర్ గౌడ్, రాంరెడ్డి, శివరాములు, అనిల్, శ్రీను ,రాజులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఎలాంటి తీర్మానం చేయకుండా ఈద్గా నిర్మాణం చేపడుతున్నారని,ఈ విషయంపై అధికారులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరినట్లు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ నోరు అదుపులో పెట్టుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్



**పదర. సూర్య న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ నోటికి వచ్చినట్లు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని నోరు అదుపులో పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్ అమ్రాబాద్ లో బుధవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నాడు హైదరాబాదులో ఏర్పాటుచేసిన సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను విమర్శించడం జరిగిందని ఇంకోసారి మానాయకున్ని విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్తామని హరి నారాయణ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ ఉప సర్పంచ్ రాజారాం గౌడ్. మల్లికార్జున్. లింగం. కృష్ణయ్య గౌడ్. కైరత్. మనోహర్. అనిల్. సైదులు. నిరంజన్. జాంగిర్. కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# కొత్తకోట మున్సిపల్ ఎన్నికలు - 2026కు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితా

**కొత్తకోట సూర్యా న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీలో పోటీ చేసే బిఆర్ఎస్ పార్టీ నాయకుల పేర్లు విడుదల చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు గాను అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. బీఆర్?ఎస్ పార్టీ అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 01వ కౌన్సిల్ (జనరల్) – మేఘ రెడ్డి, 02వ కౌన్సిల్ (జనరల్) – హోటల్ రాములు, 03వ కౌన్సిల్ (దీజ – జనరల్) – అద్వానీ శ్రీను, 04వ కౌన్సిల్ (ూ – జనరల్) – తిరుపతి, 05వ కౌన్సిల్ (దీజ – మహిళా) – ముంత మంజుల రామకృష్ణ, 06వ కౌన్సిల్ (ూజ – – మహిళా) – కొమ్ము రవి, 07వ కౌన్సిల్ (దీజ – మహిళా) –అభ్యర్థి ఖరారు కాలేదు, 08వ కౌన్సిల్ (జనరల్) – అస్కని శ్రీను, 09వ కౌన్సిల్ (జనరల్ – మహిళా) – పొగాకు మంగళ, 10వ కౌన్సిల్ (దీజ – జనరల్) – యాదగిరి, 11వ కౌన్సిల్ (జనరల్ – మహిళా) – యాదగిరి, 12వ కౌన్సిల్ (జనరల్ – మహిళా) – భాస్కర్ జెసిబి, 13వ కౌన్సిల్ (జనరల్ – మహిళా) – సాక నరసింహ, 14వ కౌన్సిల్ (జనరల్) – కిరణ్, 15వ కౌన్సిల్ (ూజ – జనరల్) – అయ్యన్న, ఈ సందర్భంగా బీఆర్?ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. కొత్తకోట పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

# ఈడిగోనిపల్లి గ్రామాభివృద్ధికి సహకరించండి: కలెక్టర్‌కు సర్పంచ్ వినతి





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఈడిగోనిపల్లి గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా సహకరించాలని సర్పంచ్ గొల్ల మంజుల, ఉపసర్పంచ్ గోవిందమ్మ కోరారు. బుధవారం గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణలను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూలగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు వంటి కనీస మౌలిక వసతులు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈడిగోనిపల్లి గ్రామం మీదుగా గట్టు మండలం చిన్నోనిపల్లి (ఆర్ అండ్ ఆర్ సెంటర్) గ్రామానికి వెళ్లేఆర్అండ్ బి రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, దీనివల్ల ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారని వివరించారు. ఈ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించి, గ్రామంలో ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వారు కలెక్టర్?ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బడే సాబ్ యాదవ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటం మిషన్ భగీరథలో నిర్లక్ష్యం

## - లీకేజీ పైపులైన్‌తో ప్రజల ఆరోగ్యంపై ప్రమాదం శుద్ధజల పథకానికే ముప్పు

## - స్పందించని అధికారుల నిర్లక్ష్యంతో శుద్ధజలానికే ముప్పు





**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల పరిధిలోని లక్ష్మాపూర్?కు వెళ్లే ప్రధాన రహదారిలో మిషన్ భగీరథ పైపులైన్?లో ఏర్పడిన లీకేజీ కారణంగా శుద్ధమైన తాగునీరు అశుద్ధమయ్యే ప్రమాదం నెలకొంది. చిన్నకొత్తపల్లి, యాపట్ల, లక్ష్మాపూర్, మారేడు మాన్ దీన్నే గ్రామాల ప్రజలు ఈ పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ లీకేజీ చోటుచేసుకున్న ప్రాంతంలో మురుగు నీరు, మట్టి నేరుగా పైపులైన్‌లోకి చేరే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇదే పైపులైన్ ద్వారా అనేక గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుండటంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు వాపోతున్నారు. ఈ సమస్యను పలుమార్లు మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు చేసినా పట్టించుకోని తీరుతో అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకం క్షేత్రస్థాయిలో అధికారుల అలసత్వం, బాధ్యతారాహిత్యం వల్ల అపఖ్యాతిని మూటగట్టుకుంటోందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. సమస్య చిన్నదే అయినా వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఆరోగ్య సంక్షోభంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అశుద్ధ నీటి వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే పైపులైన్ మరమ్మతులు చేపట్టి శుద్ధజల సరఫరాను పునరుద్ధరించాలని గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని వారు కోరుతున్నారు.

# మొదటి రోజు 14 నామినేషన్లు దాఖలు

## - పుర కమిషనర్ మహమూద్ షేక్

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పురపాలక సంఘం కార్యాలయంలో మొదటి రోజు గురువారం 14 నామినేషన్లు దాఖలైనట్లు పుర కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఏడు మంది, బిజెపి పార్టీ









నుండి 5మంది, ఇండిపెండెన్స్ ఇద్దరు వివిధ వార్డుల నుండి నామినేషన్లను రిటర్నింగ్ అధికారులకు అందజేసినట్లు కమిషనర్ వెల్లడించారు. ఇలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారులకు సహకరించాలని కమిషనర్ కోరారు. అభ్యర్థులకు ఎలాంటి సమాచారం కావాలన్నా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ మహమూద్ షేక్ పేర్కొన్నారు. అదేవిధంగా 12వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మిరియాల శ్రీనివాస్ రెడ్డి, ఆయన సతీమణి ఇద్దరు నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు.

**నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో..** పుర కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను బుధవారం ఆర్డీవో మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. అభ్యర్థులు నామినేషన్లను ఏ విధంగా దాఖలు చేస్తున్నారనే విషయాలను తెలుసుకున్నారు, అదేవిధంగా రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని ఆర్డీవో సూచించారు. ఆయన వెంట కమిషనర్ మహమూద్ షేక్, ఎంపీడీవో వెంకట్రాములు, సిబ్బంది ఉన్నారు.

# మహబూబ్‌నగర్ రవాణా శాఖ ఆధ్వర్యంలో 2కె వాకథాన్ నిర్వహణ





**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పాలమూర్ యూనివర్సిటీ నుండి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వరకు మహబూబ్‌నగర్ రవాణా శాఖ ఆధ్వర్యంలో 2కె వాకథాన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలమూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ “రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని సామాజిక బాధ్యత. యువత రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండి, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే ప్రమాదాలను నివారించగలుగుతాం” అని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ తరపున అదనపు ఎస్పీ ఎన్ బి రత్నం మాట్లాడుతూ, రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్?బెల్ట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ఈ2కె వాకథాన్ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ జిల్లా రవాణా అధికారి రఘు కుమార్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహనను వ్యక్తం చేశారు.

# అయిజలో నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న భద్రతా ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు నిబంధనలు పాటించేలా చూడాలని మరియు కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడకూడదని, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధి నిర్వహణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి.ఎస్.పి మొగులయ్య, సిఐ టాటా బాబు, మున్సిపల్ కమిషనర్ సైదులు, అయిజ ఎస్సై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

### - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**పదర సూర్యన్యూస్:** రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. బుధవారం నాడు అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బికే తిరుమలాపూర్ బికే ఉప్పునుంతల గ్రామాలకు చెందిన 90 మంది రైతులకు 50% సబ్సిడీతో మంజూరైన స్ప్రింక్లర్స్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా సబ్సిడీపై రోటవేటర్. కల్టివేటర్. పంపుసెట్లు. తైవాన్ పంపులను. తదితర వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తుందని అందులో భాగంగా ఈరోజు 90 మంది రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా రైతులకు. రుణమాఫీ. సన్న వడ్లకు 500 బోనస్ తదితర ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈఓ కాశన్న. మల్లికార్జున్. అంజి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి. శ్రీనివాసులు. చెన్నకేశవులు. తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రవికుమార్



**లింగాల, సూర్య న్యూస్:** ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని జిల్లావైద్య శాఖ అధికారి రవికుమార్ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్లోని వైద్య రికార్డులు, రిజిస్టర్లు, ప్రజలకు ఇచ్చే మందులు నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇమ్యూనైజేషన్ వ్యాక్సిన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెంటర్లో రోజువారీగా వచ్చే రోగుల సంఖ్య వారికి అందించే చికిత్స సేవలు, అత్యవసర మందుల నిల్వల గూర్చి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, సమయానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్, వైద్య సిబ్బందికి సూచించారు. మందుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పాటించాలని, అవసరమైన మందులు ఎప్పటికప్పుడు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య సెంటర్ శుభ్రత, గదుల నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, రోగుల కోసం వేచి ఉండే ప్రాంతాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ ప్రవంతి, సూపర్వైజర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### - మండల అభివృద్ధి అధికారి రాఘవ



**సూర్య ఉండవెల్లి న్యూస్:** కూలీలకు ఉపాధి పనులు కల్పించి పూర్తిస్థాయిలో పనులు వేగవంతంగా చేయాలని మనపాడు మండల అభివృద్ధి అధికారి రాఘవ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామాల్లోని కూలీలకు 100 మంది తగ్గకుండా పనులు కల్పించాలని వారు తెలిపారు. గ్రామాల్లోని అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో కూలీల కల్పించి గిట్టుబాటు కూలి పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీలను ఇచ్చిన టార్గెట్ ప్రకారము పూర్తి చేయాలని వర్షాకాలం నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని వారు అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గ్రామాల్లోని కూలీలకు పనులు కల్పించి ఉపాధి భరోసా ఉండే విధంగా చూడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత టెక్నికల్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధికే పెద్దపీట

### - చంద్రయాన్ పల్లి సర్పంచ్ శంకర్ ముదిరాజ్



**చారకొండ,సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని సర్పంచ్ శంకర్ ముదిరాజ్ అన్నారు.బుధవారం చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామం గ్రామంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు సర్పంచ్ శంకర్ ముదిరాజ్ శ్రీకారం చుట్టారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో చంద్రాయన్‌పల్లిలో అంగన్వాడి భవనం ఎన్ఆర్ఈజీఎస్ నిధులచే 12 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా చంద్రాయన్ పల్లి కాలనీలో అండర్ డ్రైనేజ్ కొరకు సి ఆర్ ఆర్ (ఎస్ సి పి) నిధులచేసిన 15 లక్షలతో పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని,పల్లెలు పచ్చగా ఉంటేనే ప్రజా పాలన సజావుగా సాగుతుందని, రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం కోరుకుంటుందని ఈ సందర్భంగా అన్నారు. నూతన కార్యవర్గంతో గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తానని గ్రామ ప్రజల సహకారం ఎల్లవేళలా ఉండాలని అన్నారు.కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ దివ్య రాణి, ఉప సర్పంచ్ వెంకటయ్య, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు భాగ్యమ్మ,వార్డు సభ్యులు బాలచంద్రి, జయమ్మ, చిట్టెమ్మ, వీరయ్య గౌడ్, నారయ్య, వెంకటయ్య, శ్రీను, నరసింహ, రమేష్, నిరంజన్, వెంకటయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓ లక్ష్మికి సమ్మె నోటీసులు అందించిన అంగన్వాడీలు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 12వ తారీకు నాడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ బుధవారం అంగన్వాడి సిడిపిఓ లక్ష్మీ కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తారీకు నాడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ అచ్చంపేట ప్రాజెక్టు అధికారిని సిడిపిఓ లక్ష్మీ కి సమ్మె నోటీసు అందజేయడం జరిగిందని, ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ పార్వతమ్మ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి, కార్మికుల పైన పని భారం మోపడం జరిగిందని, ఈ లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడిలా క్రమబద్ధీకరణ జరిగే వరకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు పెన్షన్ 10000 రూపాయలు చెల్లించాలని అన్నారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు గ్రాడ్ డ్యూటీ కోసం సుప్రీంకోర్టు ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ఐసిడిఎస్ కు సంబంధంలేని అదన పనులను అప్పగించకూడదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలోనే నిర్వహించాలని అన్నారు. ఈ డిమాండ్ల కోసం ఫిబ్రవరి 12వ తారీకు నాడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ అంగన్వాడీ టీచర్స్ కు హెల్పర్స్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేల, అచ్చంపేట ప్రాజెక్టు కార్యదర్శి భారతి, చంద్రకళ, విజయలక్ష్మి, అలివేల, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలే ఇందిరమ్మ ఇండ్ల పథకం

### - గ్రామానికి 30 ఇండ్లు మంజూరు : సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** రాష్ట్రంలోని పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్జారం గ్రామంలో సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పద్మ, వెంకటేష్ రెండవవార్డ్‌లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శి బసిరెడ్డి కలిసి ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సకాలంలో ఇల్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. గ్రామానికి మొత్తం 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే 30 ఇళ్ల నిర్మాణ పనులు వివిధ దశలో కొనసాగుతున్నాయని, మిగతా వాళ్ళు పనులు కూడా శరవేగంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ మాట నిలబెట్టుకుంటోందని వారు పేర్కొన్నారు. పేదలకు గౌరవ ప్రధానమైన జీవితం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని, లబ్ధిదారులు నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం గ్రామీణ ప్రజలకు వరంగా మారిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు వడ్డే గోపాల్, చాపల కండ్ల అంజి, బి.వెంకటేష్, రిపోర్టర్ సత్యం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్ గట్టు మండలాలను బాల్య వివాహాలు లేని మండలాలుగా మార్చడానికి కృషి చేయాలి

### ఒక బాల్య వివాహాన్ని ఆపితే ఒక అమ్మాయి జీవితాన్ని భవిష్యత్తును కాపాడినవారం: ఓఆర్‌డబ్ల్యు లక్ష్మీదేవి




**ధరూర్ సూర్యన్యూస్:** జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల సంరక్షణ విభాగం అధ్వర్యంలో బాల్యవివాహం ముక్తభారత్ వందరోజుల ప్రోగ్రాంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలన చట్టం 2006 గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓఆర్‌డబ్ల్యు లక్ష్మీదేవి మాట్లాడుతూ మన జోగులాంబ గద్వాల్ జిల్లాను బాల్యవివాహాలు లేని జిల్లాల మార్చడానికి మనందరి కృషి చేయడం అవసరము ముఖ్యముగా అమ్మాయిలు వారికి ఇష్టమైన రంగంలో స్థిర పడేంత వరకు చదువు కొనసాగించాలి బాల్యవివాహాల వల్ల నష్టాల గురించి వివరించారు గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అంటే ఇంటికి సున్నం వేశారు పప్పు అన్నం తింటున్నారని తెలిసినప్పుడే ఆ ప్రయత్నం ఆపేయాలి ఒక్క బాల్య వివాహం ఆపితే ఒక అమ్మాయి జీవితాన్ని భవిష్యత్తును కాపాడినవారం అవుతాము. బాల్య వివాహానికి సహకరించిన వారందరూ కూడా దోషులే బాల్యవివాహంలో పాల్గొన్న వారు వివాహం చేసిన వారు సహకరించిన వారు పురోహితులు ఫోటోగ్రాఫర్ పెళ్లి పెద్దలు సప్లయర్స్ వీరందరికీ కూడా నేరం చేసిన వారు అవుతారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకముందు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకముందు పెళ్లి చేస్తే చట్టారీత్యా నేరం అదేవిధంగా రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుంది కావున మీ పరిధిలో అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకముందు పెళ్లి చేసుకున్నట్లు తెలిస్తే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎన్ ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిద్దాం ప్రమాదాలు తగ్గిద్దాం

### - నారాయణపేట జిల్లా ఎంవిఐ బోధిశ్రీ భూపతి



**కోస్గి సూర్యన్యూస్:** జాగ్రత్తలు వహిస్తూ ప్రయాణాలు కొనసాగించడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చని నారాయణ పేట జిల్లా రావణాశాఖాధికారిణి బోధి శ్రీ భూపతి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం నారాయణపేట జిల్లా కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు, కాలినడకన వెళ్లేటప్పుడుకూడా రోడ్డునియమాలు పాటించాలని అన్నారు. మద్యం సేవించి,సెలఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడుపరాదని అన్నారు. ద్విచక్ర వాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ విషయంపై విద్యార్థులు తమ తల్లితండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. అదేవిధంగా వారి ద్వారా రోడ్డు నియమాలు పాటిస్తామని హామీ పత్రాలు పొందాలని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడినవారిని వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు కృషి చేయాలని కాపాడిన వారికీ కేంద్ర ప్రభుత్వం రహవీర్ అవార్డుపేరిట 25 వేల రూపాయల నగదు బహుమతి అందిస్తున్నదని తెలిపారు. సింగిల్ రోడ్డు పై కాలి నడకన వెళ్లేవారు అయితే కుడివైపున, డబుల్ రోడ్డు పై అయితే ఎడమవైపున నడవాలని అన్నారు. అనంతరం ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన రోడ్డు భద్రత విద్యా పోటీలలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన పాఠశాల విద్యార్థులు.. మమత, నవ్యశ్రీ, అక్షితలను ఆమె అభినందించారు. అంతకుముందు రోడ్డు ప్రమాదాలపై వీడియో చిత్రం తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సిద్రాములు, వార్ల మల్లేశం, సంతోష్, భీమయ్య, మల్లయ్య, రహమత్ పాషా, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు సన్మానం



**వంగూరు సూర్య న్యూస్ :** మండల తహ సీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ మురళీమోహన్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్ లకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఉత్తమ అధికారులుగా ఎన్నికై ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భంగా బుధవారం వంగూరు మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ వారికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గఫూర్ చంద్రశేఖర్ జనార్దన్ హమీద్ నరేందర్ గౌడు శ్రీనివాసులు స్వామి కృష్ణ దశరథం సైదులు శివశంకర్ మల్లేష్ సురేష్ శ్రీను రమేష్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాపై తప్పుడు వార్తలు సరికాదు

### - ఏఎంసీ చైర్మన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి



**మిడ్జిల్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ఓ భూ వివాదంలో మాపై తప్పుడు ఆరోపణలు సరైనవి కావని తెలిపారు. మండల కేంద్రంలోని చిట్యాల శేఖర్ రెడ్డి తన భూవివాదంలో మా ప్రమేయం లేకున్నా మా యొక్క రాజకీయ జీవితానికి భంగం కలిగించాలని మాపై తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేసి సోషల్ మీడియా మరియు ప్రజా ప్రతిభ పేపర్ లో తప్పుడు కథనాలు రావడానికి కారణమై మా రాజకీయ పరువుకు భంగం కలిగించిన వ్యక్తులపైన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మిడ్జిల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మా రాజకీయ జీవితానికి భంగం కలిగించాలనే ఉద్దేశంతో ఇంతకుముందు నుంచి కూడా మాపై తప్పుడు వార్తలు ప్రచురిస్తూ మా రాజకీయ జీవితానికి ఆటంకం కలిగించాలని చూసిన ప్రజా ప్రతిభ రిపోర్టర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తామని ఎస్సై శివ నాగేశ్వర నాయుడు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా కృషి చేయాలి

### - ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లండి

### - డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటి వారని, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలలో కార్యకర్తల కృషి గొప్పదని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అంకితభావంతో పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగు వర్గాల చెంతకు చేర్చుతూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే వారిని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు నాయకులు ఏకతాటిపై నిలిచి క్రియాశీలక పాత్ర పోషించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని రంగాల సమగ్రాభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి చెందుతున్నదని అన్నారు.ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్నబంగారం అభివృద్ధి పథకాల ఫలాలు అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల చెంతకు చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజల మద్దతుతో గెలిచిన సర్పంచ్లకు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచులు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని పంచాయతీ ఎన్నికల్లో ఓటమి చెందిన వారు అధైర్య పడుద్దన్నారు. కార్యకర్తలకు నాయకులకు అన్ని విధాలుగా ప్రభుత్వ పరంగా, పార్టీపరంగా అండగా ఉంటామన్నారు.సమిష్టిగా కృషిచేస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు,అవుసలి కుంట సర్పంచ్ కొడావత్ మంగమ్మ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, జంగిడి మంజుల సుభాష్ రెడ్డి, విజయ కృష్ణ, నేనావత్ శంకర్, విష్ణు, జ్ఞానేశ్వర్ రెడ్డి, పేరుమాండ్ల పార్వతమ్మ,శేఖర్ శ్రీశైలం, నిరంజన్, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు,స్వామి, ఆంజనేయులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాల్టీ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిసిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 వార్డుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఆర్వోల మాట్లాడి నామినేషన్లు తీసుకునేందుకు ఏమేమి ఏర్పాట్లు చేశారని, అవసరమైన అన్నిపత్రాలు, వార్డు రిజిస్టర్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ కు సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే ఎలా చేస్తారనీ ప్రశ్నించగా ఒక్కొక్కరిని పిలుస్తామని మిగతా వారు వేచి ఉండేందుకు బయట షామియానాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఫ్రీ స్క్రూటినీ ఉన్నందున నామినేషన్లు తిరస్కరణ కు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని ఆర్.వో చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయా మున్సిపాలిటీల్లో బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, నామినేషన్ల ఉప సంహరణ తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.

# తల్లి తండ్రులకు ఆడపిల్ల బాధ్యత కాదు, బలము

### - అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. అవినాష్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా బుధవారం నాడు "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట లోని సఖి సెంటర్ లో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది, ఈ సదస్సుకు ముఖ్య అతిథి గా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ హాజరయ్యారు. న్యాయ మూర్తి ఇట్టి సదస్సులో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న దేశం అంతటా "జాతీయ బాలికా దినోత్సవం" జరుపుకుంటున్నాం . బేటీ బచావో – బేటీ పడావో" వంటి ప్రభుత్వ పథకాలు బాలికల రక్షణ, విద్యకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. బాలికలు సమాజంలో ఒక ముఖ్యమైన భాగం ఆడపిల్లల సాధికారత: "ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి వచ్చినట్టే" అంటామని, కానీ సమాజంలో ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని, లింగ వివక్షత లేని వాతావరణాన్ని సృష్టించడం, బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం అందించడంపై అవగాహన పెంచడం, వారి హక్కులను కాపాడటం, మరియు బాల్య వివాహాలను అడ్డుకోవడం వంటి అంశాలపై అవగాహన కలిగించారు. ఆడపిల్లలను బాగా చదివించితే వారు వారి కుటుంబాలకు మద్దతుగా నిలబడగలరు, భవిష్యత్తులో నాయకులు, తల్లులు, మరియు సమాజంలో మార్పు తీసుకురావడానికి కీలక పాత్ర పోషిస్తారని, బాలికలకు విద్య, ఆరోగ్యం, మరియు సాధికారతను అందించడం ద్వారా, మనం వారిని స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో, మరియు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉండేలా చేయవచని తెలిపారు. దేశంలోని ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలపై, ఆడపిల్లల హక్కుల గురించి, బాలికలకు తగిన రక్షణ, ఆరోగ్యకర వాతావరణం కలిగించేందుకు ఎలాంటి చర్యలు అందుబాటులో ఉన్నాయనే విషయాలను తెలియపరచడం జరిగినది. ఇందులో హాజరైన వక్తలు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి, బాలికల రక్షణ కోసం ఉపయోగపడే ప్రత్యేక పథకాలు, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు అదే విధంగా 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసినచో ఉచిత న్యాయము పొందవచ్చు. ఇట్టి సమావేశానికి న్యాయమూర్తి వెంట కే. సురేష్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్, సఖి సెంటర్ కోఆర్డినేటర్ క్రాంతి రేఖ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కరిష్మా, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది జి. నరసింహ, డి. నరసింహ, నరసింహ, సఖి సెంటర్ సోషల్ వర్కర్ కవిత, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
29 జనవరి 2026

## దృష్టి లోపాలపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### శ్రీ చైత్ర ఆప్టికల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**బిజినపల్లి సూర్యన్యూస్:** మానవ శరీరంలో అన్ని అవయవాలలో ప్రధానమైనది నేత్రాలేనని నేత్రాలపైన ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగర్‌కర్నూల్ మాజీ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి కోరారు మండల పరిధిలోని బోయాపూర్ గ్రామసర్పంచ్ ప్రణీత శ్రీకాంతు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆప్టికల్ ను బుధవారం నాగర్‌కర్నూల్ మాజీ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆప్టికల్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు దృష్టి లోపాలు లేకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శ్రీ చైత్రఆప్టికల్‌ను అభివృద్ధి చేయాలని నిర్వాహ్యకలకు కోరారు అనంతరం మహాదేవుని పేట గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ జుర్రు కృష్ణయ్య సోదరుడి కుమారుడు రోడ్డు ప్రమాదంలో గత వారం రోజుల క్రితం మరణించడంతో విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మరి జనార్ధన్ రెడ్డి బుధవారం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెలికంటి మహేశ్వర్ రెడ్డి శేఖర్ రావు తిరుపతిరెడ్డి మహదేవన్ పేట తిరుపతిరెడ్డి చిన్నారెడ్డి తిరుపతిరెడ్డి తుమ్మల అల్లోజి కరిగిన సుదర్శన్ సట్ల కృష్ణయ్య శ్రీను మైబు బాల మసయ్య గఫూర్ మహమ్మద్ రిజ్వాన్

## విద్యార్థులకు చేసిన సేవలు జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి.



**పదర. సూర్య న్యూస్ :** ఉపాధ్యాయులు విద్యార్థులకు చేసిన సేవలే జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని అచ్చంపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు పంబలి మహేష్ అన్నారు. బుధవారం నాడు అమ్రాబాద్ మండల పరిధిలోని మాధ వా నీ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోరటి పరశురాములు పదవివిరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2011 నుండి ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులను క్రమశిక్షణను నేర్పించాడని ఆయన విద్యార్థులకు చేసినసేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పరశు రాములను పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు తల్లిదండ్రులు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మల్లయ్య. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అజిత్ కుమార్. కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయకుమార్. అంగన్వాడి టీచర్లు మంజుల. జ్యోతి. లక్ష్మీ దేవమ్మ, పుష్ప. పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో కాంగ్రెస్‌కు భారీ షాక్: ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాస్టర్ మధు కుమార్



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో ప్రాధాన్యత గల రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా క్రియాశీలకంగా పనిచేస్తున్న కీలక నేత మాస్టర్ మధు కుమార్ తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాస్టర్ మధు కుమార్?తో పాటు వారి బృందానికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని, అందుకే ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మాస్టర్ మధు కుమార్ వంటి అనుభవజ్ఞులైన నాయకుల చేరికతో అయిజ పట్టణంతో పాటు నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం మాస్టర్ మధు కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజా సమస్యలపై వారి స్పందన తీరుతో నిరాశ చెంది పార్టీని వీడినట్లు ప్రకటించారు. ముఖ్యంగా పేదల కోసం అమలు చేస్తున్న పథకాలు తనను ఆకర్షించాయని, భవిష్యత్తులో ఎమ్మెల్యే విజయుడు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ చేరికతో అయిజ పట్టణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచినట్లు రాజకీయ విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## పిఆర్‌టియుటిఎస్ డైరీ 2026 ఆవిష్కరణ.

### - ఎంఈఓ శ్రీనివాసరెడ్డికి అందజేసిన సంఘం నాయకులు.




**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పి ఆర్ టి యు టి ఎస్ డైరీ 2026ను ఎంఈఓ కె. శ్రీనివాస్ రెడ్డి కి బుధవారం మండల అధ్యక్షులు బత్తుల శివుడు, జనరల్ సెక్రటరీ కె. పరమేష్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిరామ్‌తొ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టియుటిఎస్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తిహక్కుల పరిరక్షణ, సేవా నిబంధనలపై అవగాహన, ఉపాధ్యాయ సంక్షేమ కార్యక్రమాల అమలులో సంఘం కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు రోజువారీ విధుల్లో ఎంతో ఉపయోగపడే విధంగా ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులు, విద్యాశాఖ మార్గదర్శకాలు, సెలవుల వివరాలు, కీలక తేదీలు, సంఘానికి సంబంధించిన సమాచారం, ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు ఈ డైరీలో పొందుపరిచినట్లు తెలిపారు. డైరీని స్వీకరించిన కె. శ్రీనివాస్ రెడ్డి పిఆర్‌టియుటిఎస్ నాయకులను అభినందించారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదలలో పిఆర్‌టియుటిఎస్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం చేస్తున్న కృషికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంతో పిఆర్‌టియుటిఎస్ సంఘ ఐక్యత మరింత బలపడిందని, ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలిచేలా రూపొందించిన ఈ డైరీ ప్రతి ఉపాధ్యాయుడికి ఉపయోగకరంగా ఉంటుందని సంఘ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా కొనసాగేలా పటిష్ట ఏర్పాట్లు చేశాం

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు--2026,జిల్లాకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సాధారణ పరిశీలకులుగా రాజ్యలక్ష్మి, వ్యయ పరిశీలకులుగా భీమ్లా నాయక్, నాగర్ కర్నూల్ జిల్లాలో, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, మూడు మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నాగర్ కర్నూల్ జిల్లాకు ఎన్నికల పరిశీలకులను నియమించిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా హైదరాబాద్ హెచ్ఎండిఏ జాయింట్ కలెక్టర్ రాజ్యలక్ష్మి ని, ఎన్నికల వ్యయ పరిశీలకులుగా గద్వాల జిల్లా ఆడిట్ అధికారి భీమ్లా నాయక్ ను నియమించినట్లు పేర్కొన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం ఎన్నికల పరిశీలకులుతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూలు జిల్లాలోని నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలోని 65 వార్డులకు ఎన్నికలకు నేటి నుంచి మూడు మున్సిపాలిటీల్లో నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు 65 వార్డుల్లో 131 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియతో పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియో చిత్రీకరణ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మునిసిపాలిటీల్లో లోని పోలింగ్ కేంద్రాలను, నామినేషన్ల ప్రక్రియలను ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలో నోడల్ అధికారులను నియమించి, ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సమన్వయ సమావేశాన్ని నిర్వహించి వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి తెలియజేశారు.

## తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2026 క్యాలెండర్, ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్, గోడపత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ నరహరి, నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు జానకి దేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ఆనంద్ పాల్గొని క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. శేఖర్ మాట్లాడుతూ, రోగులకు వైద్యుల తరువాత అత్యంత ముఖ్యమైన సేవలు అందిస్తున్నవారు నర్సింగ్ అధికారులు అని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన సేవలు, నాణ్యమైన చికిత్సలు అందించేందుకు నర్సింగ్ అధికారుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. 2026 సంవత్సరంలో నర్సింగ్ అధికారులు ఐక్యతతో పనిచేస్తూ జిల్లాలోని రోగులకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ పెర్సీ సుమన్, హెడ్ నర్సులు నిర్మల, అమూర్త, నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు యాదగిరి, మన్మోహన్ రెడ్డి, మరియమ్మ, రాజశేఖర్, కేశవ్, అంజి, కిరణ్, రాజు, మహేష్, జ్ఞానేశ్వరి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ దశరథం, మినిస్ట్రీయల్ సిబ్బంది రామచంద్రయ్య, రవి, కమిటీ సభ్యులు రూప, సువేద, కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తా పట్నాయక్

### - తప్పులకు ఆస్కారం లేకుండా ఉండే ఏర్పాట్లు చేయాలని కమీషనర్లకు ఆదేశం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న నాలుగు మున్సిపాలిటీల్లో తొలి రోజు నామినేషన్ల కోలాహలం కనిపించింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆయా మున్సిపాలిటీలకు తాము చెల్లించాల్సిన ఇంటి పన్నులు, కుళాయి బకాయిలను చెల్లించేందుకు బారులు తీరడంతో ఆయా మున్సిపాలిటీల్లో ప్రత్యేక ఏర్పాట్లను చేసి వసూలు చేస్తున్నారు. కాగా నారాయణపేట మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాలను బుధవారం ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వయంగా పరిశీంచారు, ఈ సందర్భంగా నామినేషన్ల ముందస్తు పరిశీలన, హెల్ప్ డెస్క్‌లను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏవైనా అనుమానాలు ఉంటే సహాయ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. దాంతో పాటు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ నామినేషన్లు స్వీకరించేందుకు తీసుకున్న జాగ్రత్తల విషయమై ఆరా తీశారు. నామినేషన్లు వేసేందుకు వచ్చే అభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, ఒకే రోజు ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూరు పురపాలక సంఘాల్లో అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమీషన్ నిభంధనలను పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల ఘట్టం ఈ నెల 30 వరకు కొనసాగుతుందని, పరిశీలన, ఉపసంహరణల అనంతరం ఫిబ్రవరి 11న పోలింగ్ జరుగుతుందని అప్పటి వరకు ఎలాంటి లొసుగులకు తావు లేకుండా ఎన్నికలను నిర్వహించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కమీషనర్ గోల్కొండ నర్సయ్య, మేనేజర్ మహ్మద్ అజీముద్దీన్, సిఐ శివశంకర్ తదితరులు ఉన్నారు.

## బెస్ట్ అవార్డు అందుకున్న ఎంపీడీవోకు సన్మానం



**మాగనూర్ సూర్య న్యూస్ :** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, ప్రజల ఆదరాభిమానాలు పొందిన శుభ సందర్భంగా 77వ గ?ణ?తంత్ర దినోత్స?వం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా క?లెక్ట?ర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డా. వినీత్ చేతుల మీదుగా సోమ?వారం ఎంపీడీవో శ్రీనివాస్ బెస్ట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు. అనంతరం ప్రజలకు మరెన్నో మెరుగైన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఉద్యోగ అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వడ్వాట్ గ్రామ సర్పంచ్ రవీందర్, ఉజ్జెల్లి సర్పంచ్ రంగారెడ్డి, బైరంపల్లి సర్పంచ్ అంపన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ జంట ఆత్మహత్య, బొమ్మనపల్లి గ్రామంలో విషాదం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో విషాదం నెలకొంది గ్రామస్తులు తరుపున వివరాలు ప్రకారం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దాసరి ప్రశాంత్ పదర మండలం చిట్లంకుంట గ్రామానికి చెందిన సువర్ణ గత కొంతకాలంగా ఇరువురు ప్రేమించుకున్నారు. వీరిద్దరిది ఒకే సామాజిక వర్గం కాగా పెళ్లి చేసుకుందామని భావించారు. కాగా ఇటీవల అమ్మాయి సువర్ణ ఇంటికి అబ్బాయి రావడంతో అమ్మాయి తల్లిదండ్రులు ఇరువురిని మందలించారు. ఈ క్రమంలో మనస్థాపానికి రెండు రోజుల క్రితం అబ్బాయి గ్రామంలోని ఇంటికి అమ్మాయి వచ్చిందని మునస్థాపానికి గురైన ఈ ఇద్దరు ప్రేమ జంట ఏమి ఆలోచించుకున్నారో ఏమైందో తెలియదు గానీ మంగళవారం రాత్రి ఒకే చీరకు ఉరి వేసుకుని ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన బుధవారం ఉదయం డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్, సిఐ నాగరాజు నాగరాజు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రేమజంట ఇరువురు ఆత్మహత్య చేసుకోవడంపై రెండు గ్రామాల్లో ఇరువురి కుటుంబాల్లో విషాదఛాయలు నెలకొన్నాయని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై మృతుల బంధువుల నుంచి ఫిర్యాదు అందగానే కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## నివాళులు అర్పించిన మాజీ ఎంపిపి



**కోడేరు, సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన ముస్లిం నాయకులు నయీం మృతి చెందడం తో మాజీ ఎంపిపి కొత్త రామ్మోహన్ రావు వారి సమాధి పై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నయీం నాకు ముఖ్య సన్నిహితుడని అతడు ఈరోజు లేరు అనే విషయం నన్ను ఎంతో కలచి వేసిందని మాజీ ఎంపిపి కొత్త రామ్మోహన్ రావు విచారం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు వెంట కోడేరు మండల యూత్ అధ్యక్షులు పోడేండ్ల జగన్ మోహన్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకట స్వామి, కొండ్రావుపల్లి సర్పంచ్ కొమ్మ కురుమయ్య యాదవ్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద బాలపీరు, నాగ మల్లేష్, గుండ్య నాయక్ తాండ సర్పంచ్ కర్లు పార్వతమ్మ తులసి రామ్ నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని నాగులపల్లి గ్రామానికి చెందిన పిట్టల చంద్రయ్య మరియు కుమ్మరి రాములు ఇద్దరు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మృతుల కుటుంబాలకు అదే గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మొగిలి ఆంజనేయులు వారి యొక్క మాతృమూర్తి ఈశ్వరమ్మ చేతుల మీదుగా బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరపాగ కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు బొట్టు వెంకటస్వామి, రామస్వామి, చంద్రబాబు, పాపయ్య, రాముడు ,దేవేందర్, చిన్నస్వామి, గోపాల్, బిచ్చయ్య, అజి, కురుమూర్తి, శివుడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదర నూతన ఎంపీడీవోగా సుధాకర్ చారి




**పదర. సూర్య న్యూస్ :** పదర ఎంపీడీవో గా సుధాకర్ చారి బుధవారం నాడు పదవి బాధ్యతలు తీసుకున్నారు. సుధాకర్ చారి నల్గొండ జిల్లా తిప్పర్తి మండలంనుండి బదిలీపై పదర మండలానికి వచ్చి పదవి బాధ్యతలు తీసుకున్నారు. పదర మండలం ఇన్చార్జ్ ఎంపీడీవో గా పనిచేసిన వెంకటయ్యను జిల్లా కేంద్రానికి బదిలీ అయి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సుధాకర్ చారి మాట్లాడుతూ పదర మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు. అధికారులు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## నయీంతో అనుబంధం విడదీయరానిది



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రానికి చెందిన ముస్లిం నాయకుడు నయీమ్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువరన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ మాసయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, వారి కుటుంబాన్ని పరామర్శించి నయీమ్‌తో గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నయీంతో గల అనుబంధం విడదీయరానిదని వారు విలపించారు. నయీమ్ ముస్లింల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేసేవారని వెనుకబడిన వర్గాలకోసం పరితపించేవారని వారు గుర్తు చేసుకున్నారు. రాజకీయ కార్యక్రమాలతో పాటు ప్రజాసేవ కార్యక్రమంలో కూడా పాలు పంచుకునే వారని అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. నయీమ్‌తో గల అనుబంధంతో మండలంలోని పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు వారి కుటుంబాన్ని పరామర్శించి వారితో గల అనుబంధాన్ని గుర్తు చేసుకునీ శోకతప్త హృదయాలతో ఆయన అంతక్రియల్లో పాల్గొని అంతిమ వీడుకోలు పలికారు.

## పశువుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ



**కోడేరు, సూర్యన్యూస్:** మండల కేంద్రానికి చెందిన పోడేండ్ల కురుమయ్య ఉపాధి హామీ పథకం కింద ఈజిఎస్ ద్వారా మంజూరైన పశువుల షెడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపాధి హామీ పథకం కింద ఈజీఎస్ ద్వారా మంజూరయ్యే షెడ్ల నిర్మాణాలు ఎంతో ఉపయోగకరమని అట్టి వాటి ద్వారా మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించుకొని నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాసయ్య, వార్డు మెంబర్లు ఉన్నారు.

## నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ కి 11 నామినేషన్‌లు దాఖలు





**నాగర్‌కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీకి మొదటి రోజు బుధవారంఆయా పార్టీల అభ్యర్థులు 11నామినేషన్ లను దాఖలు చేశారు 3కాంగ్రెస్,7బిఆర్ఎస్,1బియంపి ,పార్టీ ల వారిగా అభ్యర్థులు నామినేషన్లు మున్సిపల్ కార్యాలయంలో దాఖలు చేసినట్లు తెలిపారు.

## దగడపల్లి గ్రామములో అనుమానాస్పదంగా మృతి చెందిన 40 గొర్రెలు

**చిన్నంబావి సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలంలోని దగడపల్లి గ్రామానికి చెందిన గణమోని గోపాల్ కు చెందిన గొర్రెలు అనుమానాస్పద స్థితిలో మంగళవారం రాత్రి రాత్రి 15 గొర్రెలు, అదేవిధంగా మరుసటి రోజు 24 గొర్రెలు మృతి చెందడంతో జరిగింది. గనమోని గోపాలు వారి భార్య గొర్రెల మంద దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందిన గొర్రెలు చూసి లబోదిబొమ్మంటూ ఏడుస్తున్నరు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్



గంగాధర్ మరియు గ్రామ ప్రజలు, గ్రామస్తులు అందరూ కూడా వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ విషయాన్ని వెటర్నరీ స్థానిక డాక్టర్ స్వాతి కి సమాచారం అందించడం జరిగింది. వెటర్నరీ డాక్టర్ స్వాతి సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గొర్రెలను పంచనామ నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ పశు వైద్య హాస్పిటల్ కు రెఫర్ చేసి పంపించడం జరిగింది. గనమోని గోపాల్ తన చనిపోయిన గొర్రెలను తీసుకొని పోస్ట్ మార్టం కు పంపించడం జరిగింది. ప్రభుత్వ వైద్యులు గొర్రెలు వుండే ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. గణమోని గోపాల్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరుతున్నా గోర్రెల కాపారులు, గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు అధికారులను కోరారు.

## కోడేరు108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**కోడేరు, సూర్యన్యూస్ :** కోడేరు108 లో విధులు నిర్వహిస్తున్న (ఈ ఎం టి ) బి.పర్వతాలు పైలట్, సి. మధు విధులు నిర్వహిస్తుండగా నాగర్ కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ (ఈ ఎం ఈ ) శ్రీనివాస్, ఆడిటింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీలో భాగంగా అంబులెన్స్ లో ఉన్న పరికరాలను పరిశీలించారు. అదేవిధంగా అంబులెన్స్ లో ఉన్నటువంటి పరికరాలు అన్ని పనిచేసే విధంగా చూసుకోవాలని సూచించారు. మరియు అన్ని రకాల మెడిసిన్ ఎక్స్పైరీ లేకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా కాల్ సెంటర్ నుంచి కాలు వచ్చిన వెంటనే వెహికల్ ని స్టార్ట్ చేసి వీలైనంత తొందరలో సంఘటన స్థలానికి చేరుకొని రోగికి ప్రథమ చికిత్స అందిస్తూ పేషంటును దగ్గరలో ఉన్నటువంటి ఆసుపత్రికి తరలించాలని సూచించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**పెబ్బేర్ సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ కోఆప్షన్ ,ఐజాక్ తో పాటు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గంధం వెంకటయ్య, నరేందర్ లు బుధవారం వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డి జిల్లా. అధ్యక్షులు శివసేన రెడ్డి వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అవసరం ఉన్న సమయంలో మీరు రావడం అభినందనీయమని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు మీరు మనస్ఫూర్తిగా కృషి చేయాలని తెలిపారు. ఐజాక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయంలో పదవుల్లో ఉన్నామే తప్ప ఎలాంటి గౌరవ మర్యాదలు ఉండేవి కావని నేను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేద కందుతున్నాయని ఆకర్షితులమై నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు. అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి. నరసింహ. అక్కమ్మ. జమ్ములమ్మ. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లి రామ్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం కొత్తపల్లి గ్రామంలో కొత్తపల్లి రాజేందర్ రెడ్డి వారి స్వగృహంలో తండ్రి కొత్తపల్లి రాంరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత జిల్లా నాయకుడు ఎస్ సూర్య మోహన్ రెడ్డి హాజరయ్యారు రాజేందర్ రెడ్డి తో మాట్లాడుతూ ఎప్పుడు నా వంతు సహకారంలో మీకు ఉంటావని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేను పార్టీ మారడం లేదు , అంతా దుష్ప్రచారం: కాంగ్రెస్ నాయకులు మేకల నాగిరెడ్డి



**ఐజ సూర్య న్యూస్ :** తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని ఆ పార్టీ సీనియర్ నాయకులు మేకల నాగిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొంతకాలంగా తాను అనారోగ్య సమస్యలతో కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని తెలిపారు. ఆ సమయంలో తన ఫోన్ అందుబాటులో లేకపోవడాన్ని ఆసరాగా తీసుకుని, కొందరు కావాలనే తాను పార్టీ మారుతున్నట్లు తప్పుడు ప్రచారం చేశారని ఆయన మండిపడ్డారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని, రాబోయే ఎన్నికల్లో పోటీలో ఉంటూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాగిరెడ్డి పునరుద్ఘాటించారు. అయిజ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా తన వంతు సహకారాన్ని అందిస్తానని ఆయన తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు ఇటువంటి వదంతులను నమ్మవద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ నల్లపు లింగయ్య



**కోస్గి సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా బుధవారం డీఎస్పీ నల్లపు లింగయ్య మద్దూరు లో 16 వార్డులకు, కోస్గి లో 16





వార్డులకు సంబంధించిన మున్సిపల్ నామినేషన్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల ప్రజలెవరూ గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని డీఎస్పీ తెలిపారు. ఈసందర్భంగా స్థానిక పోలీసులు కోస్గి సీఐ సైదులు, ఎస్సై లు బాలరాజు, విజయ్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మొదలైన మున్సిపాల్ ఎన్నికల నామినేషన్లు..




**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియ మొదలయ్యింది. బుధవారం నాడు నామినేషన్ల తొలి రోజు వివిధ వార్డులకు పోటీ చేయనున్న అభ్యర్థులు తొలి సెట్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందించారు. 8వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగులపల్లి నరేందర్ తొలిసెట్ నామినేషన్ పత్రాలను వేయగా ఎన్నికల అధికారులు బాలాజీ,వెంకటయ్యలు స్వీకరించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కూర ప్రబోత్తం,దమయంతి కాలేకర్, బస్వపురం ఓంప్రకాష్,బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుసేనప్ప గౌడ్,గన్నేరు గుంత శ్రీశైలం తదితరులు మొత్తం 16 వార్డులకు తొలిరోజు 12 నామినేషన్లు దాఖలు చేశారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు ,ఎన్నికల అధికారులు నామినేషన్ల ప్రక్రియ ను పర్యవేక్షించారు. స్థానిక పోలీసులు నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మందకొడిగా మున్సిపల్ నామినేషన్లు



**మక్తల్ సూర్య న్యూస్ :** మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 28 నుంచి 30 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అందులో భాగంగా బుధవారం మక్తల్ మున్సిపాలిటీ లో నాలుగు నామినేషన్ల దాఖలు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు తెలిపారు. వార్డుల వారీగా నామినేషన్లు దాఖలైన వివరాలు. 6వ వార్డులో రెండు, తొమ్మిదవ వార్డులో ఒకటి, పదవ వార్డులో ఒకటి దాఖలైయ్యాయని తెలిపారు.

## రాజకీయ పార్టీల సహకారంతో పకడ్బందీ ఎన్నికల నిర్వహణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు,

### - జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్,



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో 3 మున్సిపాలిటీల్లో జరగనున్నఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కోరారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు--2026 నిర్వహించేందుకు మంగళవారం ఎన్నికల షెడ్యూల్?ను ప్రకటించడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, వివరించారు. జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో 3 మున్సిపాలిటీల్లో పరిధిలో ఎన్నికల షెడ్యూల్? విడుదలైనప్పటినుండి ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది. ఎన్నికల షెడ్యూల్ వివరాలను, వెల్లడిస్తూ , నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ: 28.01.2026 (బుధవారం) (ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు) నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం)(సాయంత్రం 5.00 గంటల వరకు) నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026 (శనివారం)(ఉదయం 11.00 గంటల నుండి) చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ : 31.01.2026 (శనివారం) (పరిశీలన పూర్తయిన వెంటనే) అప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 (ఆదివారం)(సాయంత్రం 5.00 గంటల వరకు) అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 ( సోమవారం)(సాయంత్రం 5.00 గంటలకు ముందు) నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 ( మంగళవారం) (మధ్యాహ్నం 3.00 గంటల వరకు) తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 (మంగళవారం) (మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత) పోలింగ్ తేదీ: 11.02.2026 (బుధవారం) (ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు) రీ-పోల్ (ఉండినట్లయితే): 12.02.2026 (గురువారం) ఓట్ల లెక్కింపు తేదీ: 13.02.2026 (శుక్రవారం) (ఉదయం 8.00 గంటల నుండి ) ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా నామినేషన్ పత్రాల్లో పార్టీ పేరు విధిగా రాయాలని, పార్టీల తరపున బీఫామ్ అందజేసే వ్యక్తి పేరుతో రాష్ట్ర పార్టీ తరపున అందజేసిన ధ్రువీకరించిన పత్రాన్ని ఈనెల 30వ తేదీల్లోగా జిల్లా కలెక్టర్ అందజేయాలని కలెక్టర్ సూచించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎస్సీ ఎస్టీ అయితే నామినేషన్లకు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 1250 రూపాయలు, ఓసి అభ్యర్థులకు 2500 చెల్లించాల్సి ఉంటుందని అదేవిధంగా ప్రతి అభ్యర్థి లక్ష రూపాయల వరకు మాత్రమే ఎన్నికల్లో ఖర్చు చేయాల్సి ఉంటుందని అభ్యర్థులు తప్పనిసరిగా నూతన అకౌంటును ఓపెన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు మరియు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని అధికారులు కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) తక్షణమే అమల్లోకి వచ్చిందన్నారు. ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు తదితర అభ్యంతరకర ప్రచార సామగ్రిని తొలగించాలని నిన్న సాయంత్రం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా దేవిడ్ రాజు, బీఆర్ఎస్ పార్టీ తరపున శ్రీశైలం, నరసింహా, బిజెపి పార్టీ తరఫున సుధాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,బి.యస్ పి పార్టీ తరపున రామకృష్ణ, వైయస్సార్ పార్టీ తరపున ఎండి హుస్సేన్, టిడిపి పార్టీ తరపున బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ అధ్యాపకురాలు సుస్మితకు పీహెచ్డీ అవార్డు



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో దశాబ్ద కాలానికి పైగా ఫార్మసీ విభాగంలో అధ్యాపకురాలిగా సేవలందిస్తున్న సుస్మిత పీహెచ్డీ అవార్డును పొందారు. ఆమె డాక్టర్ మేనక పర్యవేక్షణలో "బయో -అనలిటికల్ వీవ్షష్ఠీస డెవలప్మెంట్ ఖఅ వాలిడేషన్ ఆఫ్ యాంటివైరల్ డ్రగ్స్ ఇన్ హ్యూమన్ ప్లాస్మా ఎల్సీ -ఎమ్మెస్ అనే అంశంపై పరిశోధన చేసి, తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీలో పీహెచ్డీ వైవా-వోస్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. సుస్మిత స్వస్థలం మహబూబ్?నగర్ జిల్లా గొల్లపల్లి గ్రామం. ఆమె తల్లిదండ్రులు మాధవి మనోహర్ గౌడ్. కాగా, భర్త కే. చక్రవర్తి చైతన్య గౌడ్. విద్యాభ్యాస పరంగా ఆమె 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు దీపిక మెమోరియల్ హై స్కూల్, షాద్?నగర్, ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, హైదరాబాద్, బి.ఫార్మసీ – సరోజినీ రాములమ్మ ఫార్మసీ కళాశాల, మహబూబ్‌నగర్, ఎం.ఫార్మసీ – బీజూ పట్నాయక్ యూనివర్సిటీ, ఒడిశాలో పూర్తి చేశారు. సుస్మిత చేసిన పరిశోధన ఫలితాలు పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమవడం విశేషం. ఆమె పరిశోధన బయో-అనలిటికల్ మెథడ్స్, డ్రగ్ అనాలిసిస్ రంగాల్లో కీలకంగా ఉపయోగపడతాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ బుధవారం మాట్లాడుతూ పీహెచ్డీ సాధించిన తర్వాత కూడా పరిశోధనలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఆధునిక పద్ధతుల ద్వారా ఫార్మకోడైనమిక్స్, ఫార్మకోకైనెటిక్స్ లక్షణాలను అధ్యయనం చేయడం వల్ల ఔషధం శరీరంలో ఎంత మోతాదులో, ఎంత సమయంలో వ్యాధి నివారణకు ఉపయోగపడుతుందో తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా వ్యాధి తీవ్రతకు అనుగుణంగా సరైన డోసేజ్?ను నిర్ణయించడం సాధ్యమవుతుందని, తద్వారా మానవ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించగలుగుతాయని పేర్కొన్నారు. ఔషధాల వినియోగం తగ్గడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదం కలుగుతుందని ఆయన తెలిపారు. బోధన తో పాటు మహిళా వసతి గృహంకు వార్డెన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. రవికాంత్, హెచ్ఓడీ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ స్వాతి, శారద, డా ఈశ్వర్ కుమార్ డా. సుజాత, డా. సురేష్, డా. భూమయ్య, డా. రవికుమార్, డా. జ్ఞానేశ్వర్, డా. సోమేశ్వర్, డా. కోమటి సోమేశ్, డా. శ్రీనివాస్ పాల్గొని సుస్మిత ను అభినందించారు. పీహెచ్డీ సాధించడం ద్వారా సుస్మిత విద్యా-పరిశోధనా రంగంలో మరో మైలురాయిని అధిగమించారని, ఇది యువ పరిశోధకులకు ఆదర్శంగా నిలుస్తుందని వక్తలు కొనియాడారు.

## గద్వాల్ జిల్లా హాస్పిటల్ లో ఆయుష్ ప్రకృతి వైద్య శిబిరం.

**- జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంఘాల అయ్యప్ప రెడ్డి. రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. రమేష్**



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా జనరల్ హాస్పిటల్ లో న్యాచురోపతి మరియు యోగ వైద్య శిబిరాన్ని ( మెడికల్ క్యాంప్ ను) సందర్శించిన జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రమేష్ నేడు జోగులాంబ జిల్లా కేంద్రంలోని గవర్న మెంట్ హాస్పిటల్ లో తెలంగాణ ప్రభుత్వం యోగ అధ్యయన పరిషత్ మరియు ఆయుష్ శాఖ డైరెక్టర్ అండ్ సెక్రటరీడాక్టర్ పెరుగు శ్రీకాంత్ బాబు మరియు కొనిజెటి రోషయ్య నేచర్ క్యూర్ హాస్పిటల్ డా. ఏ. మాలతీ శ్యామల సూపరింటెండెంట్ ఏర్పాటు చేసిన ఆయుష్ మెడికల్ క్యాంపు న్యాచురోపతి ప్రకృతి వైద్యము మరియు యోగ శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యనిర్వాక సభ్యులు జి.రమేష్ పాల్గొని సందర్శించారు. గద్వాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొని, వైద్యపరీక్షలు చేయించుకున్నారు. క్యాంపు కోర్డినేటర్ ఏ. నవీన్ జ్యోతి, డా. లక్ష్మీ సువర్ణ సీనియర్ మెడి కల్ ఆఫీసర్, డా. సులేఖ యోగ ఇంస్ట్రక్టర్లు మరియు జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు. క్యాంపు విజయవంతంగా నిర్వహించుటకు సహకరించిన గద్వాల ప్రాంత ప్రజలకు అందరికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ యొక్క శిబిరం లో అక్యూపెంక్చర్, డైట్ కౌన్సిలింగ్, యోగ థెరపీ, ఫిజియో థెరపీ సేవలను అందించారు. మొండి మరియు దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స నేచర్ క్యూర్ హాస్పిటల్, హైద్రాబాద్ ఐ పీ మరియు ఒ పీ సేవలను ఉపయోగించు కోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా కార్యనిర్వాక సభ్యులు అప్సర్ పాషా, పాల్ సుధాకర్, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మున్సిపల్ ఎన్నికల పోరు షురూ: తొలిరోజు ఒకే ఒక్క నామినేషన్ మిగతా వార్డులు నిశ్శబ్దం

**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని ఐజ మున్సిపాలిటీలో ఎన్నికల కోలాహలం మొదలైంది. షెడ్యూల్ ప్రకారం బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, మొదటి రోజు కేవలం ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. మున్సిపాలిటీలోని మొత్తం 20 వార్డులకు గాను, సాయంత్రం 5:00 గంటల వరకు ఉన్న గడువు ముగిసే సమయానికి 17వ వార్డులో మాత్రమే నామినేషన్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఎస్సీ మహిళా రిజర్వ్ అయిన 17వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా ప్రమీల మాదన్న తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. మిగిలిన 19 వార్డులలో తొలిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ వ్యూహాలకు పదును పెడుతుండటంతో, రాబోయే రోజుల్లో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకునే అవకాశం కనిపిస్తోంది. మున్సిపల్ కార్యాలయం వద్ద అధికారులు నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు. పెండింగ్లో ఉన్న చలాన్లను వెంటనే చెల్లిచ్చే విధంగా చర్యలు. ఎస్సై హిమబిందు



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపురం మండలం వెంకటాపూర్ గ్రామ సమీపంలో కొల్లాపూర్ రహదారిపై బుధవారం సాయంత్రం సమయంలో ఎస్సై హిమబిందు వాహనాల తనిఖీలను నిర్వహించడం జరిగింది. హెల్మెట్ లేని వారిపై, మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై ఎస్సై కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై హిమబిందు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వారి ప్రాణాలను కాపాడుకోవాలని ఆమె అన్నారు. మద్యం తాగి వాహనాలను నడపడం వలన రోడ్లపై వెళ్లి అమాయకమైన ప్రపఏర్పాటు చేశారు. మొదటిరోజు రెండో వార్డులో ఒక దరఖాస్తు, 9వ వార్డుకు రెండు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రెండో వార్డులో ఏం శ్రీనివాసులు, 9వ వార్డులో సద్దల తులసి, శివాని నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ వేటకు అన్నీ సౌకర్యాలు కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తెలిపారు.

## విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు




**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్నగర్ రూరల్ మండలంలోని కోటకదిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాథమిక,న్యాయ హక్కులు, బాలల హక్కులు, బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం, మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు మరియు లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా విద్యార్థులు తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనే శక్తి పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన సర్పంచి గోరి రాజేశ్వరి సతీష్



**పాలమూరు సూర్య న్యూస్:** మణికొండ సర్పంచి గోరి రాజేశ్వరి సతీష్ బుధవారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలను సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలోని వసతులు పరిశీలించారు. బోధన పద్ధతులు,సిలబస్ వివరాలను అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో భోజనాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మణికొండ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు డిజిటల్ బోర్డు ద్వారా బోధన పద్ధతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని, విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని శ్రద్ధగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో నలుగురికి జరిమానా, ఒకరికి జైలు శిక్ష



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధిక మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం మహబూబ్?నగర్ పట్టణంలో ట్రాఫిక్ సిబ్బంది నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ ల్లో నలుగురికి జరిమానా విధించడంతోపాటు ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్?పై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో బందోబస్తు పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**- మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజల సహకరించాలి. - ముందస్తు ర్యాలీల, మైక్ పర్మిషన్లు తీసుకోవాలి.**

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. నారాయణపేట, మద్దూర్ మున్సిపల్ నామినేషన్ కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద 164 దీచీూా (144జతీజూఎ) సెక్షన్ అమల్లో ఉందని, 200 మీటర్ల పరిధిలో గుంపులు గుంపులుగా ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులకే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ర్యాలీలు, వాహనాల మైక్ వినియోగానికి ముందస్తుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి అని సూచించారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని, ఇంతకు ముందు గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని అదేవిధంగా మున్సిపల్ ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ తో పాటు ఎబి ఎస్సై నరేష్, మున్సిపల్ అధికారులు, స్థానిక పోలీసులు ఉన్నారు

## నేటి గంధోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరవ్వాలి. స్వామి పిలుపు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని కొత్తయాపట్ల గ్రామంలో గురువారం నిర్వహించనున్న గంధోత్సవానికి భక్తులు, గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజానీకం పెద్ద ఎత్తున తరలిరావాలని భక్తుడు స్వామి ఆత్మీయ పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా, భక్తి శ్రద్ధలతో జరుగుతున్న ఈ గంధోత్సవం ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తోందని ఆయన తెలిపారు. కొత్తయాపట్ల గ్రామంలోని సైదులు దర్గాలో జరిగే గంధోత్సవానికి ప్రతి ఏడాది చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరవుతుంటారని, ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో భక్తుల రాకతో కార్యక్రమం మరింత ఘనంగా జరగాలని ఆకాంక్షించారు. ఇది ఒక్క గ్రామానికి సంబంధించిన ఉత్సవం కాదు అందరి మనసులను కలిపే పవిత్ర కార్యక్రమం. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి గంధోత్సవంలో పాల్గొని దర్గా ఆశీస్సులు పొందాలి. భక్తి, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని చాటే ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలి" అని భక్తుడు స్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గంధోత్సవంలో పాల్గొనడం ద్వారా మన సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు తరతరాలకు చేరుతాయని, యువత కూడా ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చు.

**- టిడబ్ల్యూజేఎఫ్ నాగర్కర్నూల్ జిల్లా నాల్గవ మహాసభలో రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య.**







**పదర. సూర్య న్యూస్ :** జర్నలిస్టుల హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చని టీడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ అటవీశాఖ ఈసీ సెంటర్లో ఏర్పాటుచేసిన టిడబ్ల్యూజే ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా నాలుగో మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదని. జర్నలిస్టుల న్యాయమైన న్యాయమైన హక్కులు కల్పించడంలో పాలక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని . నేటికీ జర్నలిస్టులకు ఇండ్లు. ఇండ్ల స్థలాలు అందలేదని ఆయన ఆరోపించారు. పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని. ఇలాంటి చెడు లేకుండా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా రావలసిన హక్కులను పోరాటం చేసి సాధించుకోవాలని ఆయన సూచించారు. త్వరలో రాష్ట్ర మహాసభలను హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుందని అందుకు జర్నలిస్టులంతా ఈ మహాసభలలో పాల్గొని విజయవంతం చేయడం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కమిటీని కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి. భాస్కర్ . ప్రధాన కార్యదర్శిగా రవికాంత్. కోశాధికారిగా బోడ పాండు. ఉపాధ్యక్షులు నాగయ్య. సహాయ కార్యదర్శి మంత్రాల శ్రీనివాస్. రాష్ట్ర కమిటీ సభ్యులుగా పద్మనాభరావు. బాలకృష్ణ. జిల్లా కమిటీ సభ్యులుగా రాజేష్. శివ. కృష్ణ. సునీత ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ బండి విజయ్ కుమార్. వల్లాల జగన్. కుడితా టీ బాబురావు. తన్నీరు శ్రీనివాస్. ఈ మహాసభలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు సరికాదు

**- డిసిసి గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి**



**మల్దకల్ సూర్య న్యూస్:** గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తిరస్కరిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఆయా గ్రామాలు అమరవాయి, బిజ్వారం, కుర్తి రావులచెరువు ప్రజలు, నాయకులు గ్రామసభల ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసిన వినపత్రాన్ని బిజ్వారం లో గాంధీ విగ్రహం దగ్గర బుధవారం గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి కి సర్పంచులు శైలజ శ్రీనివాస్ రెడ్డి, తూమ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శైలజ శ్రీనివాస్ రెడ్డి, తుమ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ: ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పేదల కోసం తీసుకువచ్చిన చరిత్ర సంక్షేమ పథకమని, దాని అసలు స్వరూపాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ప్రజాస్వామక వాదిపై ఉందని తెలిపారు. డిసిసి జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ: దేశంలోని పేద, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేయడం సరికాదని ఆయన అన్నారు. ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించడం గాంధీజీ ఆశయాలకు అవమానకరమన్నారు. కేంద్రంలోని భాజాప ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యకు ఇది నిదర్శనమన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిమ్మప్ప, యు శ్రీనివాసులు, పడలోని భాయి సవరన్న, హెచ్ అంజని, వడ్డే గోపాల్, బి శ్రీను, పెద్ద శీలన్న, సంఘాల వెంకటన్న, హెచ్ వెంకటేశ్వర్లు, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డికె.స్నిగ్ధ రెడ్డి



**గద్వాల సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికలవేళ బీజేపీ లోకి భారీగా చేరికలు జరగడంతో ఆ పార్టీ లో జోష్ పెరిగింది. గద్వాల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి ఓఎస్ రెడ్డి, మరియు బిజెపి యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వం లో దేశం అన్ని రంగాలలో ముందుకెళ్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం అందరి కలసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం రామచంద్రరెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్ ,మరియు వీర బాబు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. బుధవారం వమహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవితో కలిసి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ల దాఖలు చేయుటకు పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో చెక్ లిస్ట్ స్పష్టంగా తెలిసేలా ప్రదర్శించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని సూచించారు.ఫ్రీ సింబల్స్ ను ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి, రిటర్నింగ్, అసిస్టెంట్, వార్డు అధికారులు, ఉన్నారు.

# ఎస్ఎస్‌సి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభించిన జిహెచ్ఎం ప్రతాప్ రెడ్డి





**ధరూర్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పాఠశాలలకు డీఈఓ విజయ లక్ష్మి మరియు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ ఆదేశాల ప్రకారం పదో తరగతి విద్యార్థులకు యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్న సమయంలో సాయంత్రం వేళలో అల్పాహారము అందచేయవలసని ఆదేశించడం వలన ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభించడమైనది. ఈ పథకాన్ని పీఎం శ్రీ పాఠశాలల్లో 28 నుంచి మార్చి పదో తారీకు వరకు అమలు చేయాల్సిందిగా ప్రభుత్వ ఆదేశాలు ఉన్నవి స్నాక్స్ ప్రారంభించినందుకు విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ప్రతిరోజు ఒక చిరుధాన్యాన్ని సోమవారం అనుములు, మంగళవారం అలసందలు, బుధవారం పల్లీలు, గురువారం పెసర్లు, శుక్రవారం శనగలు, శనివారం వైట్ బఠానీలు అల్పాహారంగా అందజేయడం జరుగుతుంది. ఈ విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించకో వలసిందిగా ప్రధానోపాధ్యాయులు కోరడమైనది.

# గ్రామపంచాయతీ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం : సర్పంచ్ సందీప్

**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న కనుగు బండ తండా గ్రామపంచాయతీని అభివృద్ధి చేయడమే నాలక్ష్యం అనిసర్పంచ్ సందీప్ తెలిపారు. బుధవారం మండలంలో ఉన్న కనుగుబండ తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ సందీప్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తండాలో ఉన్న పలు సమస్యల గురించి, అభివృద్ధి పనుల గురించి చర్చించుకోవడం జరిగిందని సర్పంచ్ తెలియజేశారు. గ్రామ పంచాయతీలో ఉన్న ప్రజలతో ఐక్యంగా ఉండి అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. అదేవిధంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్ ,ఉప సర్పంచ్ రాజు ,వార్డ్ మెంబర్లు సుభాష్, కేసి బాయ్, కమలమ్మ, లలిత, లక్ష్మణ్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి నాయక్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయాలి

## - మున్సిపల్ ఎన్నికల తొలిరోజు నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్,సూర్య న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చిన సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్?కర్నూల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ జిల్లాలోని నాగర్?కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కోసం ఆయా నియోజకవర్గాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల్లో పై అభ్యర్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్?డెస్క్?ను సంప్రదించేలా అవగాహన కల్పించాలని, నామినేషన్ దాఖలుకు అవసరమైన అన్ని పత్రాలపై ముందుగానే సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలని పలు సూచనలు చేశారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తాహసిల్దార్ తబితా ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ ఎవరికి వచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి

## - డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా టికెట్ ఎవరికి ఇచ్చినాఅందరూ కలిసికట్టుగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 60 డివిజన్లకు సంబంధించి పార్టీ నుంచి పోటీచేయడానికి 282 మంది దరఖాస్తులు అందజేసినట్లు తెలిపారు. అన్ని డివిజన్లకు అభ్యర్థుల ఖరారు చివరిదశకు చేరిందన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కమిటీ చర్చిస్తుందని, నేడు అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. పార్టీ తరపున ఆశావాహులు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేయాలని కోరారు. ఇండిపెండెంట్ గా వేస్తే వారిని పరిగణలోకి తీసుకోమని, ఐఎన్ సీ అభ్యర్థిగా నామినేషన్లు వేయాలని సూచించారు. టికెట్ రానివారు నిరాశచెందకుండా టికెట్ కేటాయించినా అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని కోరారు. 75 ఏళ్ల తర్వాత మహబూబ్నగర్ కార్పొరేషన్ అయిందని, అందరు కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీపట్ల విధేయులుగా ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని, అదే విధంగా పార్టీని నమ్ముకొని కొత్తగా వచ్చిన వారికి కూడా ఇస్తామని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని అన్నారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, నయీమ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమద్దాసు 500ల సంకీర్తనాలాపనలు

**నవాబుపేట్ సూర్యన్యూస్:** 19వ,శతాబ్దానికి చెందిన ప్రసిద్ధ భక్తకవి,వాగ్గేయకారుడు శ్రీశ్రీశ్రీ వేపూరు హనుమద్దాసు వారు రచించిన 500లసంకీర్తనాలాపన కార్యక్రమాన్ని ఈనెల 31వ,తేదీ నుండి వచ్చేనెల 2వ,తేదీ వరకు మండలంలోని దాయపంతులపల్లిలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త రామచంద్రయ్య తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ..ప్రముఖ సంకీర్తనచార్యులు శ్రీశ్రీశ్రీ వేపూరు హనుమద్దాసు వారు దాయపంతులపల్లిలో సమాధి పొందడం జరిగిందని, వారిని స్మరించుకుంటూ వారు రచించిన 500ల సంకీర్తనలను ఆలపించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు,ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భజన బృందాలు 9951501450నెంబర్ కు కాల్ చేసి తమ వివరాల నమోదు చేసుకోవాలని,అధిక సంఖ్యలో భజన బృందాలు పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# కేజీవీల్స్‌తో రోడ్లపైకి రావద్దు : డిటిఓ మానస



**గోపాలపేట సూర్య :** కేజీ వీల్స్‌తో ఆర్అండ్‌బిరోడ్ పైకి ట్రాక్టర్లను తీసుకురావద్దని డిటిఓ మానస ట్రాక్టర్ యజమానులకు హెచ్చరించారు బుధవారం ఉదయం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేజీ వీల్స్‌తోటాక్టర్లను రోడ్లపైకి తీసుకొస్తే చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని వివరించారు ఎవరికైనా కేజీ వీల్స్ ట్రాక్టర్లు ఆగిపిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు కెపాసిటీ నుంచి ఆటోలలో మందిని తరలించవద్దని తెలిపారు కూలీలను తరలించే క్రమంలో ఆటోలు బొలెరో వాహనాలొ కెపాసిటీ మించి మందిని తరలిస్తున్నట్లు సమాచారం ఉన్నదని తెలిపారు కెపాసిటీ మించి మందిని తరలిస్తున్న నాలుగు ఆటోల పైన పెనాల్టీ వేసినట్లు తెలిపారు లైట్ గూడ్స్ వెహికల్ పైన పెనాల్టీ వేసినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసులు వెంకటేశ్వర్లు ఉన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కొకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757